- ఇన్‌స్టాగ్రామ్‌లో విడాకులిచ్చిన దుబాయ్ యువరాణి
- పిల్లలకు వ్యాక్సిన్లలో భారత్ వెనుకంజ: యూనిసెఫ్
- కొవిడ్ సోకిన పిల్లల్లో వేగంగా డయాబెటిస్ లక్షణాలు
- ఏడు రోజుల్లో ఏడు ప్రపంచ వింతల సందర్శన!
- ట్రైనీ ఐఏఎస్ పూజా ఖేద్కర్ ఇంటిపైకి బుల్డోజర్

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


గురువారం THURSDAY 18.7.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 23 ‖ వెల (Price) రూ.6.50

వాసుదేవ ద్వాదశి

గురువారం, సూర్యోదయం: 5-51, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ ఋతువు ఆషాఢ మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి రాత్రి 8-45 వరకు. నక్షత్రం: జ్యేష్ఠ రాత్రి 3-25 వరకు. వర్జ్యం: ఉదయం 8-52 నుంచి ఉదయం 10-29 వరకు. రాహుకాలం: పగలు 1-59 నుంచి పగలు 3-37 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-12 నుంచి ఉదయం 11-04 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-16 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-32 నుంచి రాత్రి 8-09 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## సింగరేణి ఓసీపీ-2లో ప్రమాదం

సైడ్‌వాల్ కూలి ఇద్దరు కార్మికుల దుర్మరణం

మరో ఇద్దరికి గాయాలు › 12



## యూపీ బీజేపీలో అసమ్మతి

**సీఎం యోగి ఆదిత్యనాథ్ డిప్యూటీ సీఎం మధ్య విభేదాలు**

కొనసాగుతున్న లోక్‌సభ ఎన్నికల ఫలితాల చిచ్చు

రాజీనామాకు సిద్ధపడ్డ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

ఉప ఎన్నికల రూపంలో త్వరలో మరో సవాల్ › 7



## ప్రాణాలు తీస్తున్న వీధి కుక్కలు

**సగటున రోజుకు 70 దాడులు**

**రేబిస్‌తో సగటున ఇద్దరు మృతి**

**206 రోజుల్లో 239 ఘటనలు**

**7 నెలల్లో 15 మంది మృత్యువాత**

**తాజాగా సిద్దిపేట జిల్లాలో 16 నెలల చిన్నారి మృతి** › 2



## ఏడాదికి రెండుసార్లు పరీక్షపై డైలమా

విస్తృత సంప్రదింపుల్లో సీబీఎస్‌ఈ

సెమిస్టర్ విధానం మరో ఆప్షన్

10, 12 పరీక్షలపై తర్జనభర్జన › 8



## పండుగపూట పడిగాపులు

**గురుకుల సిబ్బందిని కౌన్సెలింగ్‌కు పిలిచి.. చెప్పకుండా వాయిదా**

**సొసైటీ ఉన్నతాధికారుల తీరుపై టీచర్ల ఆగ్రహం**

**ఇప్పటికే మూడుసార్లు వాయిదా వేశారని ఆవేదన**

**ఇప్పటికైనా కచ్చితమైన తేదీని ప్రకటించాలని డిమాండ్** › 10








అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఏఐజీ దవాఖానలో చికిత్స పొందుతున్న ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. కుటుంబ సభ్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. చిత్రంలో ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి తదితరులు ఉన్నారు




వనపర్తి జిల్లా పెబ్బేరులో మరో భారీ వృక్షానికి గ్రామస్థులు ప్రాణం పోశారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తొలగించిన 50 ఏండ్ల నాటి ఈ జమ్మిచెట్టును బుధవారం వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో తిరిగి నాటారు. - పెబ్బేరు

# కుట్రదారులకు చెంపపెట్టు

## రాజకీయాల్లో కక్ష సాధింపులకు చోటు లేదు

- పాలన వదిలేసిన కాంగ్రెస్ ప్రతీకారంపైనే దృష్టి
- ఇకనైనా బుద్ధితెచ్చుకొని సమస్యలు పరిష్కరించాలి
- తీరు మార్చుకోకుంటే ప్రజాక్షేత్రంలోనూ ఇదే తీర్పు
- సుప్రీం తీర్పుపై బీఆర్ఎస్ నేత కే తారకరామారావు

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): విద్యుత్తు కొనుగోళ్లకు సంబంధించి కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సుప్రీంకోర్టు తప్పు బట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ మీద కాంగ్రెస్ అధికార దుర్వినియోగంపై సుప్రీంకోర్టు చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చిందని తెలిపారు. రాజకీయాల్లో కక్ష సాధింపు, ప్రతీకారాలకు చోటు ఉండకూడదని బుధవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాలన గాలికి వదిలేసి రాజకీయ కక్షలు, ప్రతీకార చర్యలపైనే ఎక్కువ దృష్టి సారించిందని విమర్శించారు. రాజకీయ కక్షలు, ప్రతీకార చర్యలకూ ఓ పరిమితి ఉంటుందని, ఆ పరిమితులను దాటి కాంగ్రెస్ పార్టీ › 2వ పేజీలో

## సుప్రీంకోర్టు తీర్పునే తప్పుబడుతున్నారా?



**స్థాయి మరిచి కేసీఆర్‌పై వ్యాఖ్యలా?**

**కోర్టు తీర్పును తప్పుబట్టిన మీపై చర్యలు ఎందుకు తీసుకోకూడదు?**

**కవితను దోషి అని ఎలా అంటారు?**

**జస్టిస్ నర్సింహారెడ్డిపై క్రిశాంక్ ఫైర్**

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): విద్యుత్తు కమిషన్ చైర్మన్‌ను మార్చాలన్న సుప్రీంకోర్టు తీర్పును కూడా తప్పుబడుతున్నారా? అంటూ జస్టిస్ నర్సింహారెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. సుప్రీం తీర్పు రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా వచ్చినదిగానే అభిప్రాయపడుతున్నట్టు › 2వ పేజీలో



# కన్నడనాట లోకల్ రచ్చ

- ప్రైవేటు ఉద్యోగాల్లో స్థానికులకు రిజర్వేషన్
- బిల్లుకు కర్ణాటక మంత్రి మండలి ఆమోదం

**నిబంధనలు ఉల్లంఘిస్తే 25 వేల వరకు ఫైన్**

**సర్కారు నిర్ణయంపై పారిశ్రామికవేత్తల ఫైర్**

**రాష్ట్రం నుంచి కంపెనీలు పోతాయ్: నాస్కామ్**

**నైపుణ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని సూచన**

**కంపెనీలకు ఆహ్వానం పలికిన ఏపీ, కేరళ**

**విమర్శలతో వెనక్కి తగ్గిన కర్ణాటక ప్రభుత్వం**

**లోకల్ బిల్లును నిలిపివేస్తున్నట్టు ప్రకటన**

కర్ణాటక కాంగ్రెస్ సర్కారు 'స్థానికత' చిచ్చును రాజేసింది. ప్రైవేటు కంపెనీల్లో కన్నడిగులకు కోటా ఇవ్వాలని రూపొందించిన బిల్లును సిద్ధరామయ్య క్యాబినెట్ ఆమోదించింది. ఈ నిర్ణయం పారిశ్రామికవర్గాల్లో అసంతృప్తికి కారణమైంది. ఈ నిర్ణయంతో కంపెనీలు రాష్ట్రం వదిలిపోతాయని, కొత్త పెట్టుబడులు రావని పలువురు వ్యాపారవేత్తలు హెచ్చరించారు. ఈ గందరగోళాన్ని గుర్తించిన ఏపీ, కేరళ.. అసంతృప్తిగా ఉన్న కంపెనీలను తమ రాష్ట్రాలకు రావాల్సిందిగా ఆహ్వానించాయి. వ్యతిరేకతతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం ఈ బిల్లును నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. › 7

# జన్మలో కాంగ్రెస్‌కు ఓటెయ్యం

## రేవంత్ ఖబడ్దార్.. మీ పార్టీ పతనం మొదలైంది

## స్థానిక ఎన్నికల్లో అడుగడుగునా అడ్డుపడతం: నిరుద్యోగులు

**ఆత్మసాక్షిగా చెప్తున్నం.. ఇందుకోసం ఎంతకైనా తెగిస్తం**

**డీఎస్సీ పరీక్ష వాయిదావేస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేంది?**

**స్టూడెంట్స్‌తో పెట్టుకుంటే ఏమైతదో త్వరలోనే తెలుస్తది**

**బహిరంగ లేఖలో తెలంగాణ డీఎస్సీ అభ్యర్థులు**

**హైదరాబాద్‌లో విడుదల.. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ**

### అభ్యర్థుల డిమాండ్లపై తర్జనభర్జన

**గ్రూప్-2, 3 పరీక్షల వాయిదా, అదనపు పోస్టులపై తేల్చని సర్కారు**

**నిరుద్యోగులతో కొలిక్కిరాని చర్చలు.. విభజించి వేర్వేరు హామీలు?**

**నిరుద్యోగుల్లో భిన్నాభిప్రాయాలు.. కొనసాగుతున్న పోరు** › 3

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ) : డీఎస్సీ పరీక్షలను పరీక్ష వాయిదా వేయాలని అభ్యర్థించినా, ఆందోళనలు చేసినా రేవంత్ సర్కారు పట్టించుకోవడం లేదని డీఎస్సీ అభ్యర్థులు మరో అస్త్రాన్ని సంధించారు. ఇక జన్మలో కాంగ్రెస్‌కు ఓటు వేయబోమని, ఇతరులెవ్వరినీ ఓటు వేయనివ్వబోమని అల్టిమేటం జారీచేశారు. ఈ మేరకు సీఎం, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులను హెచ్చరిస్తూ డీఎస్సీ అభ్యర్థులు బుధవారం హైదరాబాద్‌లో బహిరంగ లేఖ విడుదల చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయబోమని అభ్యర్థులు ప్రతిజ్ఞ చేశారు. తమ కుటుంబసభ్యులు, బంధువులు కూడా కాంగ్రెస్‌కు ఓటెయ్యకుండా ప్రచారం చేస్తామని స్పష్టంచేశారు. 'తెలంగాణ డీఎస్సీ అభ్యర్థులమైన మేము.. డీఎస్సీ పరీక్ష వాయిదా వేయకుండా, ప్రిపేరయ్యేందుకు తగిన సమయం ఇవ్వకుండా, మా డిమాండ్లను నెరవేర్చకుండా, నిరుద్యోగుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా రాబోయే పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయబోమని, కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని మా కుటుంబసభ్యులు, బంధువుల్లో ప్రచారం చేస్తామని › 3వ పేజీలో



# 12 మంది నక్సల్స్ మృతి

- గడ్చిరోలిలో భారీ ఎన్‌కౌంటర్
- ఎస్సై, ఇద్దరు జవాన్లకు గాయాలు
- పోలీసులకు రూ.51 లక్షల రివార్డు

ముంబై/ కొత్తగూడెం క్రైం, జూలై 17 (నమస్తే తెలంగాణ): మహారాష్ట్ర – ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఓ ఎస్సై, ఇద్దరు జవాన్లకు గాయాలయ్యాయి. గడ్చిరోలి ఎస్పీ నీలోత్పల్ కథనం ప్రకారం.. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా వండోలి గ్రామ సమీపంలో సుమారు 15 మంది › 8వ పేజీలో



భూవివాదం విషయంలో కాంగ్రెస్‌లు నేతలు బెదిరించడంతో సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దమ్మక్కపల్లి గ్రామానికి చెందిన బండి కిష్టయ్య ఆత్మహత్యకు యత్నించారు. ములుగు మండలంలో లక్ష్మక్కపల్లిలోని ఆర్వీఎం దవాఖానలో చికిత్స పొందుతున్న రైతును బుధవారం హరీశ్‌రావు పరామర్శించారు. › 3

# ఫిరాయింపు ఎమ్మెల్యేలు మాజీలయ్యేదాకా నిద్రపోము

- త్వరలో రాష్ట్రంలో ఉపఎన్నికలు తథ్యం
- బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి
- ఎమ్మెల్యేలు పోతే బీఆర్ఎస్ మూతపడదు
- వైఎస్ హయాంలో 12మందిని చేర్చుకున్నరు అయినా రాష్ట్రం సాధించి పదేండ్లు పాలించాం
- రుణమాఫీపై సర్కారు కొత్త జీవో ఇవ్వాలి
- పటాన్‌చెరులో మీడియాతో హరీశ్‌రావు
- కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా

సంగారెడ్డి, జూలై 17 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాజీలు అయ్యే వరకు నిద్రపోమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టంచేశారు. త్వరలో రాష్ట్రంలో ఉపఎన్నికలు రావడం తథ్యమని, బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో బుధవారం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో హరీశ్‌రావు సమావేశమయ్యారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పార్టీ మారినా ఎవ్వరూ అధైర్యపడవద్దని, కార్యకర్తలకు పార్టీ, తాను అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వదిలిపెట్టబోమని, మళ్లీ ఈ రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని చెప్పారు. ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ మూడునెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని గుర్తుచేశారు. ఇదే విషయమై హైకోర్టులో కేసు వేశామని, త్వరలో సుప్రీంకోర్టుకు సైతం వెళ్తామని తెలిపారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టాలన్న రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటికి వెళ్లి కండువాలు కప్పడం విడ్డూరంగా ఉన్నదని ఎద్దేవా చేశారు. వైఎస్ › 3వ పేజీలో

# నేడు లక్ష రుణం మాఫీ

## సాయంత్రం 4 గంటలకు రైతుల ఖాతాల్లోకి 6098 కోట్లు

11.42 లక్షల మందికి రుణవిముక్తి

ట్రయల్‌రన్ నిర్వహించిన అధికారులు

రైతువేదికల్లో సంబురాలకు ఏర్పాట్లు

రుణమాఫీ జాబితాపై రైతుల్లో ఆందోళన

మూడు విడతల్లో రుణమాఫీ: రేవంత్

నిద్రలేని రాత్రులు గడిపాం: భట్టి



హైదరాబాద్, జూలై 17(నమస్తే తెలంగాణ): రైతు రుణమాఫీ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానున్నది. తొలిదశలో సాయంత్రం 4 గంటలకు రూ.లక్ష వరకు రుణం ఉన్న 11.42 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 కోట్లను ప్రభుత్వం నేరుగా జమ చేయనున్నది. ఇందుకు సంబంధించి వ్యవసాయ, ఆర్థిక శాఖలు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేశాయి. వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారులు ట్రయల్‌రన్ కూడా నిర్వహించారు. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణాన్ని మాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. రుణమాఫీకి మొత్తం 39 లక్షల కుటుంబాలు అర్హత సాధించగా, ఇందులో 60 లక్షల మంది రైతులు ఉన్నట్టు ప్రభుత్వం తెలిపింది. రుణమాఫీకి మొత్తం రూ.31 వేల కోట్లు అవసరం అవుతాయని అంచనా వేసింది. గురువారం రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేస్తుండగా, నెలాఖరులోగా రూ.1.5 లక్షల వరకు, ఆగస్టులో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సాయంత్రం 4 గంటలకు రుణమాఫీ ముహూర్తం › 10వ పేజీలో



## రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీకి నిధులా?

పెట్టుబడి సాయానికి పాస్‌బుక్కు పనికిరాదా?

రుణమాఫీ మార్గదర్శకాల్లో సవరణలేవి?

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

బీఆర్ఎస్ కట్టిన రైతువేదికల్లోనే సంబురాలు

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 17 (నమస్తే తెలంగాణ): రుణమాఫీకి పాస్‌బుక్కే ప్రామాణికమన్న ముఖ్యమంత్రి రైతు భరోసాకి పాస్‌బుక్కును ఎందుకు ప్రామాణికంగా తీసుకోవడంలేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రశ్నించారు. రైతు భరోసా నిధులు ఇవ్వడానికి కుంటిసాకులు వెతుకుతున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి జోగు రామన్నతో కలిసి విలేకరులతో మాట్లాడారు. అన్నదాతల › 10వ పేజీలో



## విజయ డెయిరీ బకాయి 120 కోట్లు

### అన్నదాతలకు శాపంగా మారిన సంస్థ నిర్లక్ష్యం

ఈఎంఐల నిలిపివేత.. పాడి రైతులకు బ్యాంకు నోటీసులు

తదుపరి పరిణామాలకు మీరే బాధ్యులంటూ హెచ్చరికలు

పాల బిల్లులు చెల్లించకపోవడంతో రైతులకు తిప్పలు

రుణ ఎగవేతదారులుగా ముద్ర వేస్తున్న బ్యాంకులు › 2